మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# మూడు గంటల కరెంటు మాకొద్దు

- అవగాహన సమావేశంలో మంత్రికి తెలిపిన అన్నదాతలు
- కరెంటు వద్దన్న కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టండి
- రాష్ట్ర పర్యాటక, అబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జులై 17 ప్రభాతవార్త:** వ్యవసాయానికి మూడు గంటలు కరెంటు అస్సలు సరిపోదని తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంటు ఇలాగే కొనసాగాలని అన్నదాతలు మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. హన్వాడ రైతు వేదికలో రైతు బంధు సమితి ఆధ్వర్యంలో మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ ఏర్పాటు చేసిన రైతు అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయం దండగ కాదు పండగని నిరూపించామని మంత్రి తెలిపారు. కరెంటు వద్దన్న కాంగ్రెస్ నాయకులను గ్రామాలకు రాకుండా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తీరుకు నిరసనగా అన్నదాతలు రైతు వేదిక వద్ద నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మరో సారి పొరపాటున కూడా అధికారంలోకి రాకుండా చూస్తామని పేర్కొన్నారు. జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, జిల్లా డైరెక్టర్ లక్ష్మయ్య, మండల అధ్యక్షుడు రాజుయాదవ్, ఎంపిపి బాలరాజు, జడ్పీటిసి విజయనిర్మల, రమణారెడ్డి, వైస్ ఎంపిపి లక్ష్మిమోహన్ నాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్నన్, సర్పంచ్ బాలగౌడ్, జంబులయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లో చేరికలు : మంత్రి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జులై 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ, మహబూబ్‌నగర్‌లో మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధిని చూసి అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు హన్వాడ నాయిబ్రాహ్మణ సంఘం నేతలు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో హన్వాడ మండల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు సత్యనారాయణ, ఆంజనేయులు, రాఘ వేంద్ర, శ్రీశైలం, అనిల్, రమేష్ సహా 50 మంది హన్వాడ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, ముఖ్య నాయకుడు రమణారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో అధికార పార్టీలో చేరారు. ఒకప్పుడు మహబూబ్‌నగర్‌లో కనీసం తాగునీరు కూడా దొరికే పరిస్థితి ఉండేది కాదని, ఇప్పుడు నిత్యం మిషన్ భగీరథ మంచినీరు పుష్కలంగా అందుతున్నాయని నాయి బ్రాహ్మణ సంఘం నేత సత్యనారాయణ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నాయిబ్రాహ్మణుల సెలూన్లకు ఉచిత విద్యుత్ అందిస్తూతమకు అండగా నిలుస్తున్నారని న్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల మహబూబ్‌గర్ రూపురేఖలు మారిపోయాయని అందుకే అభివృద్ధికి ఆకర్షితులై అధికార పార్టీలో చేరినట్లు వెల్లడించారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## తెలంగాణ రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించడం ఖాయం

- రైతులను రాజుగా చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం
- రైతుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ : ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా దీక్ష



నిరాహార దీక్షలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

**ఉప్పునుంతల, జులై 17 ప్రభాతవార్త:** వ్యవయసాయానికి 3 గంటలే చాలన్న టిపిసిసి చీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం మండల కేంద్ర మైన ఉప్పునుంతల రైతు వేదిక ముందు నిరసన దీక్ష చేపట్టారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు అధ్యక్షతన నిరాహార దీక్ష చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను రాజులుగా చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నారని పేర్కొన్నారు. జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ అన్నంపెట్టే రైతన్నలకు వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలని టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి వెంటనే రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తూ 3 పంటలకు సాగునీరు అందించే బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా, రైతులకు 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీ పట్టం కడుతారో ఆలోచించుకోవాలని రైతులను సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ వారు ఎన్ని జిమ్మిక్కులు చేసిన వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ 100 సీట్లు సాధిస్తున్నామన్నారు. తెలంగాణం రాష్ట్రంలో పండగలాగా వ్యవసాయం సాగుతుండగా మునుపటి కరువు రోజులను తీసు కొచ్చేలా రైతులకు మూడు గంటలకరెంటు సరిపోతుందని ఆహంకారమాటలు మాట్లా డడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో వ్యవసా యానికి 24 గంటల కరెంట్ సరఫరా చేస్తుంటే ఓర్వలేని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి రైతుల నోట్లో మట్టి కొట్టేలా ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదని అన్నారు. గ్రామాల్లో తిరిగే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని రైతులకు సూచించారు. రైతుల మేలు కోరే బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో హ్యాట్రిక్ సాధించడంఖాయమని అన్నారు. ఈ దీక్షలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ బలుస అరుణమ్మ, డిసిస బి డైరెక్టర్, ఉప్పునుంతల సింగిల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపా ల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు, ఉప్పునుంతల గ్రామ కమిటి అధ్యక్షుడు మెడమోని శ్రీనివాసులు, సిహెచ్ సుధాకర్, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు ఖాజా, అన్ని గ్రామాల బిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం

### -దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**దేవరకద్ర, జులై 17 ప్రభాతవార్త:** రైతు సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిషలు పాటుపడుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. కౌకుంట్ల మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు 3గంటల కరెంటు చాలన్న కాంగ్రేస్ పార్టీ తీరును నిరసిస్తూ రైతు వేధిక దగ్గర రైతుబందు సమితి అధ్వర్యంలో రైతు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీ చైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆల ప్రసంగించారు. రాష్ట్రంలో 24గంటల విధ్యుత్ ఇస్తూ దేశంలోనే మన రాష్ట్రంలో అత్యధికంగా



పంట దిగుబడిని సాదిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబందు, రైతుభీమా లాంటి అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రేస్ పాలనలో రైతులు అరిగోస పడ్డా రని ఆయన ఆరోపించారు. కావున వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రేస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే ఆల పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా కొంతమంది రైతులు సేద్యం విషయంలో తమ అభిప్రా యాలను సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి, బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్య క్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, యంపీటీసీ కిష్టన్న, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సకిలాల శివరాజ్, నాయకులు తుమ్మల శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, దేవరకద్ర పీఏసిఎస్ చైర్మెన్ డోకూర్ నరేందర్‌రెడ్డి, రామకృష్ణ, కృష్ణగోపాల్‌లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆర్టీసీ నిర్వీర్యం

### - టీపీసీసీ స్పోక్ పర్సన్ జి హర్షవర్ధన్‌రెడ్డి





మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 17, ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మికులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, తెలంగాణ వచ్చాక ఆర్టీసీ వ్యవస్థ నిర్వీర్యం అయిందని టీపీసీసీ స్పోక్ పర్సన్ గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ సమయంలో రథచక్రాలను ఆపి కొట్లాడి, కోరి తెచ్చుకున్న తెలంగాణలో ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఒక్కశాతం అయినా మేలు చేసిందా అని ప్రశ్నించారు. గత వారం అన్ని డిపోలలో కాంగ్రెస్ పార్టీ తరపున తాము అందరు వెళ్లి సిబ్బంది , అధికారులతో మాట్లాడి వారి సమస్యలు ప్రత్య క్షంగా తెలుసుకున్నామన్నారు. తమ సమస్యలు, డిమాండ్లు పరిష్కరించాలని రెండున్నరేండ్ల కిందట 52రోజులు కార్మికులు సమ్మె చేస్తే సీఎం కేసీఆర్ పిలిపించి పరిష్కరిస్తానని హామీలు ఇచ్చారని కనీసం ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఆర్టీసీ కార్మికులకు రెండు పీఆర్సీలు ఇవ్వ లేదన్నారు. 30ఏడ్లు పని చేసిన కార్మికులకు కూడా జీతం రూ.40వేల లోపే ఉంద న్నారు. 12 డీఏలు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మేధావులను కలిసే కార్యక్రమం

- ప్రధాని నరేంద్రమోడీ 9 సం.ల పరిపాలనలో దేశం అభివృద్ధిలో ఎంతో ముందుకెళ్లింది
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణమ్మ

**గద్వాల ప్రతినిధి, జులై17, ప్రభాతవార్త:** మేధావులను కలిసే కార్య క్రమం జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణమ్మ ప్రారంభించారు. ఈసందర్భంగా డికె అరుణమ్మ మాట్లాడుతూ...గద్వాల పట్టణంలో ఉన్న డాక్టర్స్, లాయర్స్, టీచర్లు, వ్యాపారస్తులు, వివిధ స్థాయిలో ఉన్న మేధావుల ను కలవడం జరిగింది. వారి దగ్గరికి వెళ్లి నరేంద్రమోడీ 9 సం.లుగా ప్రధానమంత్రిగా దేశం ఎంతో అభివృద్ధిగా ముందుకెళ్లింది అన్నారు. సంక్షేమ పథకాలు, విదేశాంగ విధానం, మౌలిక వసతులు , భద్ర తా విషయంలో, రక్షణ రంగంలో, దేశంలో ప్రతి జిల్లాకు ఆసుపత్రులు, నేషనల్ హైవేస్, కరోనా విపత్తు సమయంలో, ప్రజలందరికీ ధైర్యం చెప్పి, ప్రపంచంలో అందరికన్నాముందుగా, మంచి టీకాలు అందిం చడం, కరోనా వచ్చినప్పుడు నుండి నేటి వరకు ఉచిత బియ్యం ఇవ్వ డం, దేశంలో పేదలందరికీ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నాలుగు కోట్లఇండ్లు నిర్మించి ఇవ్వడం, స్వచ్ఛ భారత్ కింద టాయి లెట్లు ఇవ్వడం, ఉజ్వల కింద గ్యాస్ ఇవ్వడం, స్వచ్ఛ భారత్ కింద టాయిలెట్లు నిర్మించడం, స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు, మండల పరిషత్‌లకు, జిల్లా పరిషత్‌లకు భారీగా నిధులు కేటాయించడం, నిరుద్యోగులకు నూతనంగాఉద్యోగాలు ఇవ్వ డం, అవినీతి రహిత భారతదేశంగా మార్చడం, 370 ఆర్టికల్ గాని,



ట్రిబుల్ తలాక్ విషయంలో మైనార్టీ మహిళలకు రక్షణ ఉండడం అయోధ్యలో రామాలయం నిర్మాణం ఈ రకంగా చెబుతూ పోతే ప్రధాని దేశంలో గత ప్రభుత్వాలు చేయనివి ఎన్నో చేయడం జరిగిం దని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణమ్మ మేధావులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాం జనేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి శ్రీను, జిల్లా ఉపాధనయక్షుడుజమ్మి చెడ్‌ఆనంద్, జిల్లాఓబీసీ మోర్చా అధ్యక్షుడు కబీర్‌దాస్ నరసింహ, రాష్ట్ర ఓబీసీమోర్చా అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్, రాష్ట్ర బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిరుమల్ , మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు తుమ్మల నరసింహులు, దాస్, ఎంకె సత్యం, పాండు రెడ్డి, మోహన్ యాదవ్, కొత్తగణేష్, చంటి తదితరులు ఉన్నారు.

## ఆవుదూడను తప్పించబోయి..

- ఆటోను ఢీకొట్టిన బైక్
- ఎనిమిది మందికి గాయాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 17, ప్రభాతవార్త :** బైక్ ఆటో ఢీకొన్ని ఘటనలో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే..జడ్చర్ల పట్టణానికి చెందిన బొగురమ్మ, మనెమ్మ, కలమ్మ, నీలమ్మ, పెద్ద నర్సమ్మ, రంగమ్మ కూలీ పని నిమిత్తం జడ్చర్లకు చెందిన ఇబ్రహీం ఆటోలో మిడ్జిల్ మండలం కొత్తపల్లికి బయలుదేరారు. జడ్చర్ల మండలం అల్వాన్ పల్లి ఆశ్రమం వద్దకు చేరుకోగానే కల్వకుర్తికి చెందిన నుంచి బిలాల్ అహ్మద్ బైక్ పై జడ్చర్లకు వస్తుండగా రోడ్డుపైకి అకస్మా త్తుగా ఆవుదూడ రావడంతో దూడను తప్పించబోయి ఆటోను బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆవుదూడ మృతిచెందగా ఆటోలో ఉన్న ఆరుగురు కూలీలకు గాయా లయ్యాయి. ఆటోడ్రైవర్‌తోపాటు బైక్ నడిపిన బిలాల్‌కు కూడా తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రులను 108లో జడ్చర్ల



అంబులెన్స్‌లో క్షతగాత్రులను తరలిస్తున్న దృశ్యం

ప్రాంతీయ దవాఖానకు తరలించారు. తీవ్రంగా గాయపడిన బిలాల్‌ను మహబూ బ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించారు.

## దేశానికే అన్నపూర్ణ రాష్ట్రంగా తెలంగాణ

- అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం, హాజరైన కార్యకర్తలు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు

**అయిజ, జులై 17 ప్రభాతవార్త :** ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర రైతులు అత్యధిక దిగుబడితో వరిని పండిస్తూ దేశానికి అన్నపూర్ణ రాష్ట్రంగా నిలిచామని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం పేర్కొన్నారు. మండల పరిధిలోని టిటిదొడ్డి గ్రామంలో రైతువేదికలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు చాలంటూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు పెద్దసంఖ్యలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు అయినా నేడు అయినా ఏనాడైనా స్వతంత్ర భారత చరిత్రలో కరెంటు కష్టాలకు ఏకైక కేరాఫ్ అడ్రస్ ఒకే ఒక్క కాంగ్రెస్ కాంగ్రెస్‌ను నమ్మితే కరెంటు షాక్‌లను కొని తెచ్చుకున్నట్లే పాముకాట్లకు పచ్చజెండా ఊపినట్టే అన్నారు. బిఆర్ఎస్ అంటే నిరంతర వెలుగులు, కాంగ్రెస్ అంటే కటిక చీకట్లు అని అన్నారు. తెలంగాణ రైతుకు మానని గాయం తొమ్మిదేళ్ల తెలుగుదేశం పాలన తెలంగాణ రైతుకు నరకయాతన ఉచిత విద్యుత్ పథకానికి ఉరేస్తామన్న కాంగ్రెస్‌ను తరిమి కొడదామని రైతులకు పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో కాలిపోయే మోటార్లులేవు.. పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు లేవరు ఎన్ని గంటలు మోటార్లు నడిచినా పైసా బిల్లులు కాల్వల మీద ఎన్ని మోటర్లు పెట్టి నీళ్లు తోడుకున్నా రైతుకు అడ్డుచెప్పే ప్రశ్నే లేదన్నారు. ఉచిత విద్యుత్ కోసం ఏటా 12 వేల కోట్ల ఖర్చు చేస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ అన్నారు. తెలంగాణలో అంతా 3 ఎకరాల్లోపు చిన్న, సన్నకారు రైతులే వాళ్లకెందుకు 24 గంటల కరెంటు అంటూ అహంకారంతో అన్నదాతను అవమానించేలా మాట్లాడుతున్నది కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీలు చేయకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతాం!

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి

**కల్వకుర్తి, జులై 17 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తైన రైతులకు ఇచ్చిన రుణమాఫీ చేయడంలో విఫలమైందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీలు చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వర్షాలు సరిగ్గా లేక వేసిన పంటలు ఎండిపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతు న్నారని, అలాంటి సమయంలో రైతుల ఖాతాలను హోల్డ్‌లో పెట్టడం ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేసు ఒదన్నారు. 9 సంవత్సరాలక్రితం ప్రకటించిన రైతు రుణమాఫీ చేయ లేని అసమర్థ ప్రభుత్వాన్ని గద్దెదించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీని చేపడుతుందన్నారు. రైతులకు పంట పెట్టుబడి సహాయం క్రిందఎకరాకు రూ.15వేలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు రుణ మాఫీ చేయకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో బ్యాంకుల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడుతా మన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులుయాదవ్, శంకర్‌నాయక్ ఉన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన కురుమూర్తి

**చిన్నచింతకుంట, జులై 17 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగ కొలవబడుతూ, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం ఆషాడమాసం చివరి అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు శ్రీ కురుమూర్తి కొండకు ఉదయానికే భారీగ తరలివచాచరు. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు భక్తులు బారులు తిరిగి వైకుంఠనాథుని దర్శించుకున్నారు. లక్ష్మిదేవి అమ్మవార్లను, స్వామివారి పాదుకలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## 3 గంటల కరెంటు కావాలా.. 24 గంటల కరెంటు కావాలా

### - కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలో.. కరెంటు వెలుగుల బిఆర్ఎస్ కావాలో తెలంగాణ రైతులు తేల్చుకోవాలి : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి, జులై17, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికలో రైతులతో గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలోని రైతు వేదిక నందు నిర్వ హించిన సమావేశానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి హాజరయ్యారు. రైతులు మాట్లాడుతూ.. గతం లో కరువు కాటకాలకు నిలయమైన ఈ ప్రాంతంలో సరైన నీటి సౌక ర్యం లేక రైతులకు నాణ్యమైన విద్యుత్ లేక మేము ఎన్నో ఇబ్బందు లను ఎదుర్కొవడం జరిగింది. నీరు కరెంటు లేక పంటలు పండేది కాదు ఈ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లి కూలీలుగా బతికే వాళ్లం కొంతమంది రైతులు పండించిన పంట సరైన గిట్టుబాటు ధర రాక పంట నష్టం జరిగితే తమ ప్రాణాలను కోల్పోయేవారు ఇలాంటి ఎన్నో సంఘటనలు గతంలో జరిగాయి. ఇప్పుడిప్పుడే తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో 9 సం.లలో రైతులకు వ్యవ సాయం పండించుకోవడానికి 24 గంటల ఉచిత కరెంటు అందిస్తు పెట్టుబడికి రైతుబంధు రూపంలో సహాయం అందజేయడం జరు గుతుంది. రైతులు పంటలు పండించుకోవడానికి చివరి ఆయకట్టు వరకు సాగునీరును అందించడం జరుగుతుంది. రైతులకు ఫర్టిలై జర్‌ను సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందిస్తుంది. రైతులు పండిం చిన పంటను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు ఖాతాలో డబ్బులు వేయడం జరుగుతుంది. అనుకోకుండా రైతు మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు రైతు భీమా రూపంలో ఆర్థిక సాయం అందిస్తున్నది. ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. రైతులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు చాలు అన్న మాటను వెంటనే వెనక్కి తీసుకోవాలి రైతులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని గద్వాల



మాట్లాడుతున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి

రైతాంగం తరపున కోరడం జరుగుతుంది. ఎమ్మెల్యే మాట్లాడు తూ... స్వతంత్ర్యం వచ్చి 75 సం.లు పూర్తి కావడం జరిగింది. గతంలో గత ప్రభుత్వాలు గత పాలకులు రైతులను ఆదుకోవాలని ఆలోచన చేయలేదు. రైతులకు కోసం లాంటి నీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం అందించలేదు. గతంలో విద్యుత్ రెండు మూడు గంటలు మాత్రమే ఉండేది. రైతులు భార్య పిల్లలను వదిలేసి పొలాలకు నీళ్ల కట్టడానికి పొలాల దగ్గరనే రాత్రిపూట నిద్రపోయే వారు కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు అని ఎదురుచూస్తునే వారు సరిగ్గా పంట పండగ నష్టాలను ఎదుర్కొనేవారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో రైతు బాంధవుడు కేసీఆర్ రైతుల కోసం రైతులకు పెట్టుబడి సహాయంగా రైతుబంధు పథకా నికి శ్రీకారం చుట్టి రెండు పంటలకు పదివేల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది. అదేవిధంగా రైతులకు పుష్కలమైన సాగునీరును అందించడం జరుగుతుంది. చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరాకు సాగునీరు అందించడం జరుగుతుం దని, దీంతో పాటు రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందించడం జరుగుతుంది. సబ్సిడీకి ఫర్టిలైజర్‌లను కూడా ప్రభుత్వం తర పున అందించడం జరుగుతుంది. రైతులు పండించిన ప్రతి ధాన్యంను ప్రభుత్వమే కొను గోలు చేయడం జరుగుతుంది. రైతుల కోసం అనేక మైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి రైతులు కూడా ఆత్మ గౌరవంగా బతకాలని ప్రపంచంలోఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని రైతు వేదికలను ఏర్పాటు చేసి రైతుల యొక్క సమ స్యలను సాధకబాదకాలను తెలుసుకోవడానికి ఒక వేదిక ఉండాలని రైతు వేదికలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు బిఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు, రైతు బంధు సమితి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల సర్పంచుల సం ఘం అధ్యక్షుడు హనుమంత్ నాయుడు, వివిధ గ్రామాల సర్పం చులు ఎంపీటీసీ, కోఆప్షన్ నంబర్‌బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామా ంజనేయులు, గద్వాల తిమ్మప్ప, అంగడి బస్వరాజు, బజారి రాము, అలీ, సురేష్, హనుమంత్‌రెడ్డి, వెంకటన్నగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నారా యణ, తిమ్మప్ప, మండల పార్టీయూత్ అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత బోనాల వేడుకలు

▶▶ పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల మధ్య భారీ ఊరేగింపు ▶▶ భక్తిపారవశ్యంతో పులకించిన లక్ష్మీపల్లి



లక్ష్మీపల్లిలో బోనాల ఊరేగింపు

**దేవరకద్ర, జూలై 17 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో శ్రీ కనక దుర్గాదేవిబోనాల పండుగను వేడుకలను ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రీ కనకదుర్గాదేవిబోనాల పండుగను వేడుకలను గ్రామస్థులు కలసి కట్టుగా సాంప్రదాయ రీతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున అలంకరించిన బోనం కుండలను తీసుకొని పట్టణ పురవీధుల గూండా అమ్మవారి గుడి వద్దకు ఊరేగింపుగా చేరుకొన్నారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల మధ్య ఈ బోనాల ఊరేగింపు ముందుకు కదిలింది. బోనాలతో అమ్మవారి గుడి చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. అనంతరం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గామాత అమ్మవారికి దేవస్తానం నిర్వహకులు మొసలిప్రతాప్‌రెడ్డి, పుష్పలత దంపతుల అధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి నైవేధ్యాలు సమర్పించారు. దీంతో దుర్గామాతగుడి ప్రాంతం భక్తులతోకిటకిటలాడింది. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు ఈ సారి హైలెట్‌గా నిలిచాయి. వారి విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. బోనాల వేడుక సందర్భంగా దుర్గా మాత అమ్మ వారి గుడిని రకరకాల పూలు, వేపాకు తోరణాలు, రంగు రంగుల విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. దుర్గామాత అమ్మ వారిని కూడ సర్వాంగసుందరంగా అలంకరించారు. దీంతో అమ్మ వారు అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. బోనాల వేడుకతో లక్ష్మీపల్లి భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. పండుగను పురస్కరించుకొని ఆడపడచులంతా పుట్టింటికి రావడంతో ప్రతి ఇల్లు వారితో కళకళలాడింది.



బోనాలతో మహిళలు



పోతురాజు విన్యాసం

## శ్రీగుంటి పంచముఖి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**వనపర్తి, జూలై17, ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామ సమీపాన గల శ్రీగుంటి పంచ ముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో సౌమ్య అమావాస్య సందర్భంగా ఉదయం 6 గంటలకు మూల విరాట్‌కు అభిషేకాలు 9 గంటలకు గణపతి పూజ, సుబ్రహ్మణ్యేశ్వర పూజ, నవగ్రహాల పూజలు మహా మంగళహారతి మంత్ర పుష్పం, తీర్థప్రసాదాలు వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి వాస్తవ్యులు ఆకుతోట రాఘవేందర్ ధర్మపత్ని సంతోషి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, పూజారి నవీన్ శర్మ, నరేంద్రగురుస్వామి, శ్రీనివాసులుగౌడ్, శివకుమార్, కృష్ణయ్య, శేఖర్ నాయుడు, మహేష్, వనపర్తి జిల్లా పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మన్యంకొండ అభివృద్ధి కమిటీ ఏర్పాటు



**దేవరకద్ర, జూలై 17 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికమిటిని దేవాదాయశాఖ ఏర్పాటు చేసింది. ఈ మేరకు సంబందిత దేవాదాయశాఖ అడీషనల్ కమీషనర్ క్రిష్ణవేణి, ప్రభుత్వ కార్యదర్శి వి.అనిల్‌కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. దేవస్థానం అభివృద్ధికమిటి సభ్యులుగా కౌకుంట్ల సువర్ణ, యెదిరె ప్రమోద్‌కుమార్, పుట్టోజు నిరంజన్, కిన్నెర శేఖర్, శ్రీనివాసులు, దానం సుధాకర్, హేమంత్‌కుమార్, యెల్లంగారి పురుషోత్తం, గౌని మారుతిగౌడ్, నంది కురుమయ్య, చెన్నయ్యగౌడ్, గద్దెగూడెం వెంకటయ్యలను నియమించింది. వీరి పదవికాలం ఏడాదిపాటు ఉంటుంది, దేవస్థానం అభివృద్ధికి వీరంతా పాటుపడాల్సి ఉంటుంది. ఈ మేరకు కమిటి సభ్యులంతా దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. వారిపై దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్ అక్షింతలు చల్లి ఆశిర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పర్యవేక్షకుడు నిత్యానందచారి పాల్గొన్నారు.

## గోవిందనామస్మరణతో మార్మోగిన పాగుంట క్షేత్రం



**కెటిదొడ్డి, జూలై 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొండపై వెలసిన శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా అటు కర్ణాటక, ఇటు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. వెంకటాపురం గ్రామ సమీపంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాసుని కళ్యాణాన్ని వేదమంత్రో చ్ఛరణాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి రథోత్సవ కార్యక్రమాన్ని భక్తుల జనందోహం మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటి సభ్యులు నిర్వహించారు.

## శ్రీఅభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న గద్వాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్



**గద్వాల ప్రతినిధి, జూలై17, ప్రభాతవార్త:** గద్వాల పట్టణం సోమనాద్రి నగర్ నందు శ్రీ అభయ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆలయ కమిటీ డైరెక్టర్ రామిరెడ్డి, జగదీష్, నారాయణరెడ్డి, రవి, రాఘవేంద్ర, నరేష్, అనిల్, సాయిల్, నాగరాజు, ఈశ్వర్, అంజి, సోను, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్యశిబిరం



**కోయిల్‌కొండ, జూలై 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని హెల్త్ సబ్‌సెంటర్‌లో సోమవారం సిఎస్‌సి హెల్త్‌కేర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం విజయవంతం అయిందని వైద్య శిబిరం నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బి. కృష్ణప్రారం భించారు. ఈ శిబిరంలో 50 రకాల వైద్యారోగ్య పరీక్షలను నిర్వహించడంజరిగిందని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డా.రవళి, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ బాల్‌రాజ్, సిఎస్‌సి హెల్త్‌కేర్ సభ్యులు, మండల కో ఆప్షన్ సభ్యులు టివి ఖాజామైనొద్దిన్, టిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు లక్కి లక్ష్మినారాయణగౌడ్, జి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు హోలియ దాసరి సంక్షేమ సంఘం వినతి

**ఉండవల్లి, జూలై 17 ప్రభాతవార్త :** అలంపూర్ చౌరస్తాలో సోమవాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ హోలియ దాసరి సంక్షమ సంఘం వారు అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి వారు తీసుకొచ్చిన సమస్యలు, సామాజిక వర్గానికి ఇప్పటివరకు ఎలాంటి కమిటి హాలు లేనందున తమ నిధుల నుండి సామాజిక వర్గానికి కమిటీ హాలు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం హోలియ దాసరి (ఎస్సీ) కులానికి ఇంత వరకు రాలేదన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలలో మా హోలియదాసరులు ఉన్నారన్నారు. హోలియ దాసరులకు కూడా దళితబంధు పథకం వచ్చే విధంగా చూడాలని కోరారు. హోలియాదాసులకు కులం సర్టిఫికెట్ రెవెన్యూ డివిజనల్ అధికారి నుండి కాకుండా తహసిల్దార్ నుంచి వచ్చే విధంగా ప్రయత్నం చేయాలనికోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా పరిశీలించి నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాముడు, ఎక్లాస్‌పూర్ ఆంజనేయులు, సర్పంచ్ బద్రప్ప, బుడగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షుడు మారెప్ప, ఉపసర్పంచ్ తిమోతి, బిఆర్ఎస్‌వి జిల్లా కో ఆర్డినేటర్ మల్లికార్జున్, శివన్న, చిన్న ఉరుకుందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, హోలియదాసరి సంఘం తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## ఉపాధ్యాయ సమస్యలపై తపస్ ఉద్యమ జాగరణ

**జులై 18 నుండి 22 వరకు సంతకాల సేకరణ: తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, నరసింహ**

**మక్తల్, జూలై17 ప్రభాతవార్త:** గత అనేక సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్రశాఖ పిలుపు మేరకు దశల వారిగా ఉద్యమ జాగరణ చేపడుతున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులే శేర్ కృష్ణారెడ్డి నరసింహ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పడమటి ఆంజనేయ దేవాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యమంలో భాగంగా జులై 18 నుండి 22 వరకు కాంప్లెక్స్ స్థాయి నుండి ఉపాధ్యాయులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించి వాటిని ముఖ్య కార్యదర్శికి మెయిల్ ద్వారా పంపడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులకు నోచుకోకుండా ఉన్నారని, ఉపాధ్యాయులకు ప్రతి నెల 1వ తేదీన రావలసిన జీతం ఎప్పుడొస్తుందో తెలియని అయోమయ పరిస్థితి ఉందని అన్నిరకాల బిల్లులు జాప్యం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటూవిద్య నాణ్యత ప్రమాణాలు తగ్గిపోతున్నాయని, పాఠశాలలో స్కావెంజర్లు లేక పారిశుద్ధ్య లోపం ఏర్పడిందని, కనీస సౌకర్యాలకు నోచుకోని అనేక పాఠశాలలు ఉండటం దయనీయమని అన్నారు. కార్యక్రమంలో మక్తల్, మాగనూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు భీంరెడ్డి, నరసింహులు, రాకేష్, రవిందర్‌రెడ్డి, నర్సి రెడ్డి, రవిందర్, సురేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, నరసింహ

## రాజకీయ భవిష్యత్ కార్యాచరణపై సమావేశం

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు గోవింద్**

**ధరూర్, జూలై 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నడిగడ్డ పోరాట సమితి కార్యాలయంలో రాబోయే బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో నడిగడ్డ హక్కు పోరాట సమితి ఆధ్వర్యంలో రాజకీయ భవిష్యత్తు కార్యాచరణ సమావేశంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగాఆయన మాట్లా డుతూ నడిగడ్డలో రాజకీయ పరిస్థితులపై చర్చలు నిర్వహించి, రాబోయే రోజు ల్లో నడిగడ్డ ప్రాంతంలో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నడగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటి సమావేశంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని నాయకులను కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ గౌరవ అధ్యక్షులు ఎల్లప్ప, అధ్యక్షుడు గుడిసె శివన్న, ఉపాధ్యక్షుడు నాగేష్, కార్యదర్శి మాలింగప్ప, సహాయ కార్యదర్శి ప్యాట్ల రాములు, కోశాధికారి రమేష్, సోషల్ మీడియాఇంఛార్జి మల్లేష్, మహాదేవ్, నాయకులు వెంకటన్న, లాలుప్రసాద్, శివస్వామి తదితరులు పాల్గొన్నారు.



నడిగడ్డ పోరాట సమితి నాయకులు

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ

**- పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్**

**అమరచింత, జూలై17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, డీసీసీ జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్, మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజుఅన్నారు. సోమవారం అమరచింత మండల పరిధిలోని నాగల్‌కద్మూర్ గ్రామంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు యూత్ జూడో బూత్ జూడో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేస్తామని మాట ఇచ్చి రైతులను మోసం చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెప్పాలని వారు రైతులను కోరారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాననిమాట ఇచ్చి దళితులను మోసం చేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచారని మళ్లీ దళితులను మోసం చేయడానికి దళితబంధు పేరుతో ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని మహిళలకు 500కే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తామని రైతులకు రెండు లక్షల రుణమాఫీ వృద్దులకు వికలాంగులకు రూ.4వేలు పెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేయడానికి బూటక వాగ్దానాలతో ఓట్లు అడగడానికి వస్తే రైతులు మహిళలు నిలదీయాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇండ్లు లేని పేదలకు ఐదు లక్షలు ఇస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్యామ్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాశం, బీసీ సెల్‌అధ్యక్షులు విష్ణు, కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, మహమ్మద్ మల్లేష్, వెంకటేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



యూత్ జోడో కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల..

## రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ**

**వనపర్తి టౌన్, జూలై17, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె సోమవారం 12వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వనపర్తిలో కెవిపిఎస్ సంఘం సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం పారిశుద్ధ్య గ్రామీణ వ్యవస్థలో అనేక పతకాలు సాధించిందని, సాధించిన పతకాల వెనక గ్రామ పంచాయతీ కార్మికుల కృషి ఉందని, తక్షణమే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి వారికి కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి మల్టీపర్పస్ విధానరద్దు చేసి కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు కెవిపిఎస్ తమ సంపూర్ణ మద్ధతు ఉంటుందని భరోసా ఇచ్చారు. సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ... కార్మికుల పట్ల తెలంగాణ ప్రభుత్వం నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తుందని తక్షణమే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఈనెల 21న ఛలో కలెక్టర్ కార్యాలయాల ముట్టడికి పిలుపునిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాజేష్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు శివ, శరత్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు రామచంద్రయ్య, హనుమంత్ నాయక్, శ్రీనివాసులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ

## పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కోయిల్‌కొండ, జూలై 17 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారందరిని పర్మినెంట్ చేయాలని బీఎస్పీ పార్టీ నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జి బొదిగెలి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన కోయిల్‌కొండలో చేపడుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్మికులు 24 గంటలు అందుబాటులో ఉండి ఎనలేని సేవలో అందించడం జరుగుతుందన్నారు. జిఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచి, ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రూపాయలు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పేట జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య, సిఐటియు పేట జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, బీఎస్పీ పార్టీ మండల కన్వీనర్లు హరీష్, వీరన్న, బీఎస్పీ నేతలు వెంకటేష్, గోపాల్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మాణిక్యం, కార్మికులు చిన్న నరసమ్మ, మంగమ్మ, పోచమ్మ, చెన్నయ్య, శ్రీను, అజ్జు, పెద్దవెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎస్పీ పేట ఇంఛార్జి బి. శ్రీనివాస్

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే దాకా సమ్మె కొనసాగుతుంది

● సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవింద్‌రాజ్ డిమాండ్



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవింద్‌రాజ్

**మక్తల్, జులై 17 ప్రభాతవార్త:** జులై 6 నుండి ప్రారంభమైన గ్రామ పంచాయతీ కార్మికులకు సమ్మె ప్రభుత్వం స్పందించే వరకు కొనసాగుతుందని సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవింద్‌రాజ్ తెలిపారు. సోమవారం మక్తల్ మండల పరిషత్ కార్యాలయం ముందు జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 12వ రోజు కొనసాగుతున్న శిబిరంలో పాల్గొని మాట్లాడారు. 11వ పిఆర్‌సి ప్రకారం కనీస వేతనం గ్రామ పంచాయతీ కార్మికులకు రూ. 19 వేలు ఇవ్వాలని గ్రామ పంచాయతీ కార్మికులకు శాపంగా మారిన ఇఓ నంబర్ 51 ప్రకారం కొనసాగుతున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ, ధనిక రాష్ట్రం అంటున్న ముఖ్యమంత్రిచంద్రశేఖర్‌రావు అర్ధాకలితో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల ఆర్తనాదాలు వినబడట్లేదా అని విమర్శించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండాపోతీ కార్మికులను తెచ్చిపని చేయించు కుంటామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి చంద్రప్ప, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుతపులి దాడిలో లేగదూడ మృతి

**గండీడ్, జులై 17 ప్రభాతవార్త:** చిరుతపులి దాడిలో లేగదూడ మృతి చెందిన ఘటన గండీడ్ మండల పరిధిలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని పెద్దవార్వాల్ గ్రామానికి చెందిన శివాని నర్సింలు అనే రైతు గ్రామ సమీపంలో ఉన్న మల్లెల చెరువుగుట్ట దగ్గర ఉన్న తన వ్యవసాయ పొలంలో ఆవుదూడను కట్టేశాడు. సోమవారం ఉదయం పొలం వద్దకు వెళ్లగా ఆవుదూడపై చిరుతపులి దాడిచేసి చంపి తిన్నట్లుగా గుర్తించి గ్రామస్తులకు సమాచారం అందించారు.

## 14 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్ నీటిమట్టం

**దేవరకద్ర, జులై 17 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో రోజురోజుకు నీటిమట్టం పెరుగుతుంది. తీలేర్ పంప్‌హౌజ్ నుండి 1 మోటర్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలిస్తున్నారు. దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది. సోమవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 14 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 18.5 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.

## 22న సాయిచంద్ సంతాప సభ

**అమరచింత, జూలై17, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయిచంద్ సంతాప సభ ఈనెల 22న అమరచింత పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్నామని కళాకారులు, నిర్వాహకులు సత్యనారాయణ, డీసీ రాజశేఖర్, విజయ్, రవి తెలిపారు. ఈ సంతాప సభకు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యేఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జడ్పీచైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్‌పర్సన్ రజిని సాయిచంద్ హాజరవుతారని ఈ సంతాప సభకు సాయిచంద్ అభిమానులు, కళాకారులు టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా హాజరు కావాలని వారు కోరారు.

## జడ్పీ చైర్ పర్సన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శెట్టి ఆత్మకూరు బిఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు



**గద్వాల ప్రతినిధి, జూలై17, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య క్యాంపు కార్యాలయంలో శెట్టి ఆత్మకూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ , బీజేపీ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్యను కలిశారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, మాజీ సర్పంచ్ జమ్మన్న, మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, రాజు, ఎల్లప్ప, భాస్కర్, శీలన్న, సుంకన్న తదితరులు ఉన్నారు.

## ఎస్సైని సన్మానించిన సర్పంచ్‌లు

**భూత్పూర్, జులై 17 ప్రభాతవార్త:** భూత్పూర్ పోలీస్ స్టేషన్‌కు కొత్తగా వచ్చిన ఎస్సై శ్రీనివాస్‌ను భూత్పూర్ మండల సర్పంచ్‌ల, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు సోమవారం భూత్పూర్ పిఎస్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సన్మానించిన వారిలో కరివెన ఉపసర్పంచ్ బాల్‌రెడ్డి, భట్టుపల్లి సర్పంచ్ ఆంజనేయులు నాయక్‌తో పాటు బిఆర్ఎస్ గిరిజన నాయకులు రామునాయక్, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.



ఎస్సై శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న గిరిజన నాయకులు

# రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులలో వడ్డీలు పెరిగి రైతులు అప్పులు

## రైతుబంధు డబ్బులు రుణమాఫీ కింద చేసుకోకుండా తక్షణమే రైతులకు రైతుబంధు డబ్బులు విడుదల చేయాలి : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జి.మధుసూదన్‌రెడ్డి



బ్యాంక్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న జిఎంఆర్

**మూసాపేట,జూలై 17 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ పంట రుణమాఫీ చేయలేదని, రైతుబంధు పేరుతో ప్రభుత్వం ఒకవైపు పంట పెట్టుబడుల కోసమని రైతు ఖాతాలో డబ్బులు వేస్తూనే మరోవైపు బ్యాంకులలో రుణాలు చెల్లించాలనే కారణంతో రైతుల ఖాతాలను హోల్డ్‌లో ఉంచడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మూసాపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు శెట్టిశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ధర్నాలో పాల్గొన్న మహబూబ్‌నగర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జి.మధుసూదన్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.1లక్ష రుణమాఫీ చేస్తామని బిఆర్ఎస్ పార్టీ చెప్పి, ఇప్పటివరకు రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులలో వడ్డీలమీద వడ్డీలు పెరిగిరైతుల అప్పులురెట్టింపయ్యాయన్నారు. కెసిఆర్ చేసిన మోసంతో అన్నదాతలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం బ్యాంకర్లతో మాట్లాడి, రైతులకు సాయం అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండుసార్లు రైతు రుణమాఫీ ఇచ్చి రైతులకు రుణాలు మాఫీ చేయకుండా, ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా రైతులను మరోసారి మోసం చేసేందుకు, స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద రైతులతో సమావేశం ఏర్పాటు చేసి మా అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి, తప్పుడు ప్రచారం చేసి రైతులను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ కూడా ఉచిత విద్యుత్ ఇవ్వమని చెప్పలేదు. ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసింది, ఎరువులపై సబ్సిడీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని తెలిపారు. కొత్త సంవత్సరంలో, కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోవెంటనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. గతంలో ఇచ్చిన మాట అనుగుణంగా రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు నిర్వహిస్తున్న రైతువేదిక సమావేశాలలో రైతులు పాల్గొని బిఆర్ఎస్ ఎన్నికల్లో రుణమాఫీ చేస్తామని నేటికి ఎందుకు రుణమాఫీ చేయలేదని, ఎరువులపై సబ్సిడీ ఎత్తివేయడాన్ని, పంట భీమా ఎత్తివేయడాన్ని, పనిముట్లపై సబ్సిడీ ఎత్తివేయడాన్ని,ఎరువుల ధరలు పెరగడాన్ని నిలదీసి అడగాలని కోరారు. రైతులకు ఎల్లవేళలా కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. స్థానికంగా ఓ మహిళ తన ఉపాధి హామీ కూలీని రుణమాఫీ కింద జమ చేసుకున్నారని జిఎంఆర్‌తో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హామీ ఇస్తూ ఆ మహిళలకు సంబంధించిన ఉపాధి హామీకి సంబంధించిన డబ్బులను విడుదల చేయాలని బ్యాంక్ మేనేజర్‌ను కోరారు. అనంతరం రైతుబంధు డబ్బులను రుణమాఫీ కింద జమ చేసుకోకుండా కోరుతూవెంటనే విడుదలచేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలోమండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడుశెట్టిచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తాడూరు పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



తాడూరులో పెద్దమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**ఉప్పునుంతల,జూలై 17 (ప్రభాతవార్త):** మండలంలోని తాడూరు గ్రామంలోని పెద్దమ్మ గుడి ఆలయంలో సోమవారం సాయంత్రం అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆయనతోపాటు సర్పంచ్ అలివేలకృష్ణయ్య, మాజీ ఎంపిటిసి లింగమయ్య యాదవ్ సోదరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్




మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**వనపర్తి టౌన్,జూలై17,ప్రభాతవార్త:** విద్యా రంగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.కిరణ్ విమర్శించారు.సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... రాష్ట్ర ఏర్పాటు 10 సంవత్సరాలు అయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు, విద్యా ఉత్సవాలను కోట్ల రూపాయలు వెచ్చించి ఘనంగా ఏర్పాటు చేసిందే తప్పా విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు వహిస్తున్నాయి. సరైన వసతులు లేక సంక్షేమ హాస్టల్లో, గురుకులాల్లో ఫుడ్‌ఫాయిజన్‌తో, పాములకు విద్యార్థులు బలవుతూ ప్రాణాలను వదిలేస్తున్న ప్రభుత్వంఏం పట్టనట్లు వ్యవహరిస్తుంది. పాము కాటుకు గురైన వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థి మహేందర్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో ,గురుకులాల్లో అధికారుల పర్యవేక్షణలోపంతో రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఆది మాట్లాడుతూ... మన ఊరు మన బడి మన బస్తి పథకాన్ని రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేయాలని పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి జిల్లా నాయకులు ఈశ్వర్, మహేష్ పాల్గొన్నారు.

## భారీ మొసలి పట్టివేత



మొసలిని పట్టివేసిన కృష్ణ సాగర్

**పెద్దమందడి,జూలై17,ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామ శివారులోని విట్ట శ్రీనివాస్‌రెడ్డి వ్యవసాయ పొలంలో ఉన్న బావి దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు అడవి పందుల కొరకు ఏర్పాటు చేసిన ఉచ్చులో చిక్కుకోవడంతో మద్దిగట్ల యువకుడు ప్రసాద్ సాగర్, రవి సాగర్‌లు జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు కృష్ణ సాగర్ (స్నేక్ సొసైటీ) కు తెలిపారు. అమ్మపల్లి గ్రామానికి చేరుకున్న కృష్ణసాగర్ బావి అంచున ఉన్న మొసలిని బయటికి లాగి బంధించారు. వనపర్తి డీఎఫ్ నవీన్ రెడ్డి సూచన మేరకు కృష్ణానది పరివాహక ప్రాంతంలోని నీటినిలో మొసలిని వదిలేశారు. మొసలి బరువు దాదాపు 180 కిలోలు, 9 అడుగుల పొడవు ఉందని కృష్ణ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర్ స్నేక్ సొసైటీ సభ్యులు గోపాల్, దేవేందర్, లక్ష్మి నరసింహ, అవినాష్ సాగర్, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ నరేష్, ఆంజనేయులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవో 46ను ఎత్తివేయాలి

- బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గజరాజుల తిరుమలేష్



**వనపర్తి టౌన్,జూలై17,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ నియామకాల్లో 2022-23 సం.లో జరుగుతున్న పోలీస్ నియామకాల్లో అభ్యర్థులకు జీవో 46 ద్వారా అన్యాయం జరుగుతుందని, వెంటనే దానిని ఎత్తివేయాలని బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గజరాజుల తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ..జీవో 46 వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అర్హత సాధించిన అభ్యర్థులకు రాష్ట్రస్థాయిలో నియమించే టీఎస్ఎస్‌పి కానిస్టేబుల్ ఉద్యోగాల్లో కేవలం ఉమ్మడి హైదరాబాద్ జిల్లాకి 53 శాతం రిజర్వేషన్ కల్పించి తెలంగాణలో ఉన్న మిగతా మొత్తం జిల్లాలకు 47 శాతం కేటాయించడం వల్ల గ్రామీణ అభ్యర్థులకు తక్కువ స్థాయిలో ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 2016, 2018 పాత పద్ధతి ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలని,లేని యెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని నిరసన




మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య

**వనపర్తి టౌన్,జూలై17,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని పట్టణంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. టీఎస్ యుటీఎఫ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నిరసన దీక్షలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య మాట్లాడుతూ... గురుకుల పాఠశాలలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని, పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి నుండి విముక్తి కల్పించాలని, కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాటీలను వెంటనే రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఫారటీ స్కేల్స్ అమలు చేయాలని, వార్డెన్, కేర్ టేకర్‌ను నియమించాలని,హెల్త్ కార్డులు సౌకర్యం కల్పించాలని,అన్ని గురుకుల పాఠశాలలకు ఒకే సమయ పాలన అమలు చేయాలని కోరారు. ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు,గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.శంకర్, శివకృష్ణ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలోరవి,ఆంజనేయులు,ప్రవీణ్, మేగరాజు, యాదగిరి,కార్తీక్, నందిని,లక్ష్మి, లోకేష్,టీఎస్ యుటీఎఫ్ నాయకులు హమీద్,శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్,తిమ్మప్ప, వెంకటేశ్వర్లు,రామన్‌గౌడ్ ,వెంకటయ్య, ప్రజాగాయకుడు రాజారాం ప్రకాష్, డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని వాహనాలకు వేలం

**నారాయణపేట ప్రతినిధి,జులై 17 ప్రభాతవార్త:** జిల్లా పోలీసు శాఖ తనిఖీలలో పట్టుబడ్డ, వదిలివేబడిన, దొరికిన వాహనాలను ఎవరు తీసుకొని పోనందున వాటిని బహిరంగ వేలం వేయడం జరుగుతుందని అదనపు ఎస్పీ(డిఎఆర్) నాగేంద్రుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు పోలీస్ శాఖ ఆధీనంలో 33 వాహనాలు ఉన్నట్లు తెలిపారు.ఇందులో ఒక ఆటో, 32 ద్విచక్ర వాహనాలు మొత్తం 33 వాహనాలు ఉన్నట్లు వివరించారు. వీటిని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉంచినట్లు తెలిపారు. ఇందులో ఎవరివైన వాహనాలు ఉంటే ఆ వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ నంబర్, ఇంజన్ నంబర్,చాసిస్ నంబర్‌ఆధారంగా గుర్తించి బాధితులకు అప్పగించడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్లు తీసుకుని జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నేరుగా నోడల్ ఆఫీసర్ డిసిఆర్‌బి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, ఆర్ఐ కృష్ణయ్య(ఎంటిఓ) డిఎఆర్‌నారాయణపేట (సెల్ నంబర్ 8712670390)ను సంప్రదించాలని అన్నారు. ఈ వాహనాలను ఎవరు స్వీకరించని పక్షంలో వాటిని 24.07.2023రోజున చట్ట ప్రకారం బహిరంగ వేలం వేయబడుతుందని అదనపు ఎస్పీ తెలిపారు.



వేలం వేస్తున్న వాహనాలు

## రాష్ట్రపతి నుంచి మెడల్ అందుకున్న లయన్ నటరాజ్

▶▶ దేశవ్యాప్తంగా ఇద్దరికి అవార్డు ▶▶ రాష్ట్రపతి భవన్‌లో అవార్డు అందజేత




రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకుంటున్న లయన్‌నటరాజ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై17, ప్రభాతవార్త:** రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన వార్షిక సమావేశానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా రాష్ట్రపతి నుంచి మహబూబ్‌నగర్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ లయన్ నటరాజ్ బంగారు పతకాన్ని అందుకున్నారు. గత మూడు దశాబ్దాలుగా నటరాజ్ చేస్తున్న సమాజ సేవకు గుర్తింపుగా మెడల్‌ను అందించారు. దేశవ్యాప్తంగా రెడ్‌క్రాస్ సొసైటీలో ఇద్దరు మాత్రమే ఈ అవార్డు అందుకోగా అందులో లయన్ నటరాజ్ ఒకరు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 100ఏండ్లకు పైగా ప్రజలకు సేవ చేస్తున్నదని రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ తరఫున రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా, జనరల్ సెక్రెటరీ మదన్ మోహన్‌రావు హాజరయ్యారు.

**లయన్‌నటరాజ్ జీవితచరిత్ర :** నటరాజ్ నాగర్‌కర్నూల్ పట్టణంలోని స్వాతంత్ర్య సమరయోధుడు ఏ చంద్రశేఖర్, గౌరమ్మకు 1957 జూలై2లో జన్మించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1990నుంచి రెడ్‌క్రాస్ సొసైటీకి సేవలందిస్తున్నారు. గతంలో పాలమూరు మాజీ కలెక్టర్ అనంత రాములు ఏర్పాటు చేసిన రెడ్‌క్రాస్ కమిటీలో మూడేండ్ల పాటు రాష్ట్ర కమిటీలో సభ్యుడిగా ఉన్నారు.2002లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు కొత్తగా బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు చేసి గవర్నర్ రంగరాజన్ చేతులమీదుగా ప్రారంభించారు.2007లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది 10వేలబ్లడ్ యూనిట్లు సేకరించడంతో రాష్ట్రంలోని మున్సిపాలిటీలన్నింటిలో నెంబర్ వన్ స్థానం సొంత చేసుకొని నేటికీ ఆ రికార్డును నిలబెట్టుకోవడం విశేషం. 2005లో నాటి కలెక్టర్ మధుసూదన్ ఆధ్వర్యంలో భవన నిర్మాణం చేపట్టి సన్నిధి పేరుతో అనాథ శరణాలయం ఏర్పాటు చేసి నేటికీ ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగిస్తున్నారు. అలాగే రికార్డు స్థాయిలో 1984 నుంచి 2023 వరకు 154సార్లు రక్తదానం, 6 సార్లు ప్లాస్మాదానం చేశారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో 2002 నుంచి నేటి వరకు రక్తదాన శిబిరాల ద్వారా లక్షా 91వేల బ్లడ్ యూనిట్స్ కలెక్టర్ చేయడం విశేషం.

## 17వ రోజుకు చేరుకున్న నిరవధిక రిలే ధర్నాలు



మాట్లాడుతున్న నగేష్ మాదిగ

**నారాయణపేట ప్రతినిధి,జులై 17 ప్రభాతవార్త:** జూరాల ఆర్గానిక్ ఫార్మ్ అండ్ అగ్రో ఇండస్ట్రీస్ అనే కంపెనీని నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని చిత్తలూరు గ్రామంలో ఏర్పాటు చేయడానికి వివిధ గ్రామాల ప్రజలు దాదాపు 16 నెలల నుండి వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్నారు. అందులో భాగంగానే ఈ నెల 1వ తేదీన ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు నేటికి 17వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా కన్వీనర్ జీర్గల్ నగేష్ మాదిగ దీక్షను ప్రారంభించారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ప్రజలజీవితాలతో చెలగాటమాడితే ప్రజలు, అప్రజాస్వామి వాదులు, ప్రజాసంఘాల నాయకులు చూస్తూ ఊరుకునే పరిస్థితి ఉండబోదని రాబోయే ఎన్నికల్లో తిరుగుబాటు మొదలవుతుందని చిత్తనూరులో ఏర్పాటు చేసిన ఈ ఇథాల్ కంపెనీని రద్దు చేయాలని ఈ రిలే నిరవధిక ధర్నాల ద్వారా ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ జీర్గల్ నగేష్ మాదిగ మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ జీర్గల్ నగేష్, మధు, వెంకటయ్య, రామచంద్రయ్య, వెంకటయ్య, నందిని, తిరుపతమ్మ, నవ్య,అరుణ పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో రైతులతో సమావేశాలు





మాట్లాడుతున్న నాయకులు

**అడ్డాకుల,జూలై17,ప్రభాతవార్త:** వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల ఉచిత విద్యుత్ విధానంపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను వ్యతిరేకంగా నేటి నుండి రైతులు గ్రామాల్లోని రైతు వేదికల సాక్షిగా నిలదీయాలని మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు అడ్డాకుల మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద మండల రైతుబంధు సమితి అధ్యక్షులు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న మండల ఎంపీపీ నాగార్జున రెడ్డి మండల ప్రజా ప్రతినిధులు నాయకులు రైతులు అడ్డాకుల మండల ఎంపీపీ నాయకులు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత వ్యవసాయ రంగం అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఎరువుల కోసం ధర్నాలు ర్యాలీలు గత ప్రభుత్వంలో ఉండేవని, గత ప్రభుత్వ హాయాల్లో రైతులు కరెంటు కోతల వల్ల పొలాల్లో త్రీ ఫేజ్ కరెంటు కోసం పడిగాపులు కాసేవారని రాత్రుల్లో విష సర్పాల ప్రమాదాలు రైతులకు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. మన బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కరెంటు కోతల ఇక్కట్లు లేవన్నారు. మన తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు ఎంతో మేలు చేకూరే విధంగా రైతుబంధుతో పెట్టుబడి సాయం మన నియోజకవర్గం దశాబ్దాల కలను నెరవేరుస్తు స్థానిక శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషితో అత్యధిక చెక్‌డ్యాంలు ఏర్పాటు చేసుకున్నాం భూగర్భ జలాల నీటి మట్టం పెరిగింది. 100 కిలో మీటర్ల దూరంలో నుండి కెల్ఎఐ బ్రాచర్ కెనాల్ ద్వారా చెరువులు నింపుకున్న మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ ఎండాకాలంలో కూడా కందూరు పెద్ద వాగు ఇతర వాగులు సాగునీటితో పారించిన ఘనత మన కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పట్టుదలతో సాధించాయని తెలియజేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో మండల కేంద్రంలో గ్రామాల్లో రైతులతో చర్చ వేదిక రైతు వేదికల వద్ద రైతు సమావేశాల్లో ప్రజలకు వివరించాలన్నారు. కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలో కరెంటు వెలుగుల బీఆర్ఎస్ కావాలో తెలంగాణ రైతులు తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల సింగిల్‌విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మండల కోఆప్షన్ ఖాజా గోరి,మండల రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ బొడ్డు రమేష్, హర్యానాయక్,వివిధ గ్రామాల సర్పంచులుకిషన్ నాయక్, ఆంజనేయులు, భాగ్యలక్ష్మి, రాజునాయక్,సీనియర్‌నాయకులుచంద్రమోహన్‌రెడ్డి, రైతులు, యువకులు,నాయకులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

● ఆరోగ్యశ్రీ కింద రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం ● టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ● ప్రజాహిత పాదయాత్రకు జననీరాజనం



అనిరుధ్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ కింద రూ.5లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. అనిరుధ్ రెడ్డి చేపట్టిన ప్రజాహిత పాదయాత్ర సోమవారానికి తొమ్మిదో రోజుకు చేరుకున్నది. బాలానగర్ మండలంలోని గౌతాపూర్, బోడ జానం పేట నుంచి రాజాపూర్ మండలంలోని యాత్ర ప్రవేశించింది. సోమవారం అమ్మపల్లిలని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. అనిరుధ్‌రెడ్డి పాదయాత్రకు ఆయా గ్రామస్తులు, తండావాసులు ఆయనకుఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. గౌతాపూర్ చేరుకొని అక్కడ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మెల్యే గ్రామంలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఇస్తామన్నారు. రూ.500కే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. నిరుద్యోగ భృతి రూ.4వేలు అందజేస్తామన్నారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. సాయంత్రం రాజాపూర్ మండలం అగ్రహారం పొట్లపల్లి చేరుకున్న అనిరుధ్‌రెడ్డి యాత్రకు మహిళలు హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు.



అనిరుధ్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న అగ్రహారం పొట్లపల్లి గ్రామస్తులు

## ఆగస్టు 12న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

-టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ



మాట్లాడుతున్న టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని లక్ష ఎనభై వేల సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలకు శాపంగా మారిన సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ టీఎస్‌సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల గుండా నిర్వహిస్తున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ సమక్షంలో కొనసాగుతోంది. పాత పెన్షన్ సంకల్ప రథయాత్ర 2వ రోజు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ యాత్రకు మద్దతుగా జిల్లాలోని అన్ని విభాగాల్లోని సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు నుంచిబస్టాండ్ కూడలి వరకు సీపీఎస్ఉద్యోగాల భారీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో సీపీఎస్ విధానం రద్దు చేసి 1,80లక్షల మంది ఉద్యోగుల అకాంక్షఅయిన పాతపెన్షన్ విధానం అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 12న హైదరాబాద్‌లో నిర్వహించే సభకు సీపీఎస్ మరియు ఓపీఎస్ ఉద్యోగులందరు కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉదో యగులు శ్రీకాంత్,నరేష్‌గౌడ్, బృంగికృష్ణకుమార్, అమరేందర్‌రెడ్డి, లక్ష్మీనరసింహరావు, కే.శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

**కల్వకుర్తి, జూలై17 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు పేర్కొన్నారు. పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న సమ్మె సోమవారానికి 12వ రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు సంఘీభావం తెలిపి మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా 50వేల మంది కార్మికులు 12 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వాని చలనం లేదన్నారు. సమ్మెకు నెల రోజుల నుంచి కలెక్టర్,డీపీఓ, కమిషనర్లకు వినతులు అందించిన ఎలాంటి స్పందన రాకపోవడంతో సమ్మెకుపంచాయతీ కార్మికులు పూనుకున్నారన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, నాయకులు బాల్‌రెడ్డి,బాలస్వామి,మహేష్, శంకర్,బాలమైసమ్మ, పరుశరాములు,లక్ష్మమ్మ,సాయమ్మ, కృష్ణయ్య, వెంకటయ్య ఉన్నారు.

## బీచుపల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణం



**ఇటిక్యాల,జులై 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని కోదండ రామాలయంలో సోమవారం స్వామి వారి పునర్వసు జన్మ నక్షత్రం పురస్కరించుకుని ఆలయ అర్చకులు దత్తుస్వామి, భువన చంద్ర భానుమూర్తి ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ సురేంద్రరాజు తెలిపారు.

## ఈద్గా వద్ద కాకుండా మరోచోట షాదీఖానా..

● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్


మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 17, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద షాదీఖానను కోటి వ్యయంతో నిర్మించడం వల్ల అందరికీ ఎంతో ఉపయోగంగా ఉంటుందని భావించామని, పర్వదినాలప్పుడు ప్రార్థనలకు వచ్చే వృద్ధులు ఇబ్బందులు పడకుండా కిందనే ప్రార్థనలు చేసుకోవడానికి ఉపయోగపడుతుందని అనుకున్నామని కానీ కొందరు అక్కడే వద్దని పేర్కొన్న నేపథ్యంలో అక్కడ నిర్మాణానికి విరమించుకుంటు న్నామని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. సోమవారం జిల్లా కేంద్రలోని క్యాంప్ కార్యాలయంలో పలువురు మైనార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. షాదీఖాన విషయంలో అనవసర వివాదాలు చేయొద్దని ఆయన కోరారు. షాదీఖానను మరోచోట నిర్మించి పేద మైనార్టీలకు, ఇమాం, మౌజంల పిల్లలు ఉచితంగా పెళ్లి చేసుకునేందుకు అందుబాటులోకి తెస్తామ న్నారు. ఈ అంశంపై ఇంతటితో చర్చకు తెరదింపాలని విజ్ఞప్తి చేశారు. మైనార్టీ కమిటీ చైర్మన్ రహెమాన్, వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్ అన్వర్, నాయకులు మోసిన్‌ఖాన్, వాజిద్, ఖలీం, సల్మాన్, హరూన్ పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో డీఏపీ ఎరువులు

**అడ్డాకుల, జూలై17, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులకు డీఏపీ ఎరువులు 280 బస్తాలు అందుబాటులో ఉన్నాయని సహకార సంఘం చైర్మన్ జితేందర్‌రెడ్డి తెలిపారు. డీఏపీ ధర రూ.1350 కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, పాసుపుస్తకం జిరాక్స్ తీసుకుని సింగిల్‌విండో కార్యాలయంలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని మండలంలోని ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

**- ఒంటికాలిపై కార్మికులు, సిబ్బంది నిరసన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై17, ప్రభాతవార్త:** పంచాయతీ కార్మిలకులను రెగ్యులరైజ్ చేయాలని, సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వివిధ డిమాండ్‌లతో గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరుకున్నది. రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సమ్మె కొనసాగుతున్నది. జడ్చర్లలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కార్మికులు ఇంటికాలిపైనిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ వర్కర్లు ఉండరని చెప్పిన సీఎం కేసీఆర్ నేడు మల్టీపర్పస్ విధానం పేరుతో పంచాయతీ కార్మికుల శ్రమను దోడిపీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## భక్తులతో కిటకిటలాడిన కురుమూర్తి



**చిన్నచింతకుంట, జులై 17 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగ కొలవబడుతూ, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం ఆషాడమాసం చివరి అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు శ్రీ కురుమూర్తి కొండకు ఉదయానికే భారీగ తరలివచారు. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు భక్తులు బారులు తిరిగి వైకుంఠనాథుని దర్శించుకున్నారు. లక్ష్మీదేవి అమ్మవార్లను, స్వామివారి పాదుకలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మునగల శెట్టి బాలరాజు



**అడ్డాకుల, జూలై17, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని అడ్డాకుల మండల కేంద్రంలో 13వ రోజు నిరవధిక సమ్మెలో మండల నాయకులు ప్రసాద్, సుదర్శన్ మాట్లాడుతూ... మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు ప్రసాద్, సుదర్శన్, రవి, శ్రీకాంత్, మోష, నాగవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మామ హత్య కేసులో అల్లుడు రిమాండ్


వ్యక్తిని రిమాండ్‌కు తరలిస్తున్న దృశ్యం

**మక్తల్, జులై 17 ప్రభాతవార్త:** ప్రతి విషయానికి వేధిస్తున్నాడని మామ లక్ష్మప్పను పొలం దగ్గర హత్యచేసిన సంఘటనలో అల్లుడు మల్లేష్‌ను అరెస్టు చేసి సోమవారం రిమాండ్‌కు పంపేందుకు కోర్టులో హాజరు పర్చనున్నట్లు మక్తల్ సిఐ రామ్‌లాల్ రాథోడ్, ఎస్సై పర్వతాలు విలేఖరుల సమావేశంలో తెలిపారు.

## పడమటి అంజన్న దేవాలయంలో అన్నదానం



**మక్తల్, జులై 17 ప్రభాతవార్త:** పట్టణంలోని అతి పురాతనమైన పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ఆషాడం సోమవారం అమావాస్య పురస్కరించుకుని దేవాలయ ఆవరణలో అఖండ భజన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమావాస్య రోజున పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి ఆంజనేయస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. తపస్ అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి, భీంరెడ్డి, నర్సి రెడ్డి, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం అన్నదానం నిర్వహించుకునేందుకు గాను దాతలనుండి సహాయ సహకారాలు అందించాలని ఆలయ ధర్మకర్త భీమాచార్య ఎండోమెంట్ కార్యనిర్వహణాధికారి శ్యాసుందరచారి ఓ ప్రకటనలో భక్తులను కోరారు.

# కాంగ్రెస్ హయాంలో అన్నదాతలు ఆగమే

● కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా.. నిరంతర వెలుగుల బిఆర్ఎస్ కావాలా
● వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ విధానంపై గ్రామాల్లో చర్చ జరపాలి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
● కాంగ్రెస్ కరెంటు కుట్రలపై రైతు వేదికల వద్ద సభలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 17 ప్రభాతవార్త:** మూడు గంటల కరెంటు ఇచ్చి అన్నదాతలను ఆగం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా, వ్యవ సాయానికి నిరంతర వెలుగులు ప్రసరింపజేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా అని ప్రజలు రైతులు గ్రామాల్లో చర్చ జరపాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో అన్నదాతలు ఆగమయ్యారని, కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే మూడు గంటల కరెంటు మిగులుతుందని అన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ విధానాన్ని ఖండిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెర్ కెటిఆర్ పిలుపుమేరకు కాకర్లపాడు, రాజా పూర్, ఉడిత్యాలలోని రైతు వేదికల వద్ద నిర్వహించిన సమావేశాలకు మహబూబ్‌నగర్ ఎంపి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వ్యవసాయంపై కనీసం అవగాహన లేకుండా మూడు గంటల కరెంటు చాలని, ఒక ఎకరా గంటలో పారుతుందని ఇష్టారీతిగా మాట్లాడడం రైతులను అవమానించడమేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు ఇచ్చిందని, రేపు ఒకవేళ తాము అధికారంలోకి వచ్చినా కూడా మూడుగంటలు ఇస్తామని కాంగ్రెస్ విధానాన్ని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారనే విషయాన్ని రైతులు గమనించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తే రైతులకు ఉచిత విద్యుత్ రద్దు చేస్తుందన్నారు. ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రతిరైతు దగ్గరికి పార్టీ కార్యకర్తలు, నాయకులు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరారు. ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చేసింది ఏమి లేదని, ఇప్పుడు వచ్చినా కొత్తగా చేసేదేం లేదన్నారు. కరెంటు, నీళ్లలేక ఎరువులు లేక రైతులు నానా అవస్థలు పడ్డారని ఎంపి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డినిగజమాలతో రైతులు, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో గిరిజన కార్పోరేషన్ సంస్థ చైర్మన్ వాల్యానాయక్, డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, నాయకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలలో నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని ఓడిద్దాం!

- మోడీ ఆర్థిక విధానాన్ని వ్యతిరేకించండి : జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్


సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

**వీపనగండ్ల, జూలై17, ప్రభాతవార్త:** సీపీఎం పార్టీ వీపనగండ్ల మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు బొల్లారం గ్రామంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా కృష్ణయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్రమోడీ విధానాలను, నూతన ఆర్థిక విధానాలపై మాట్లాడుతూ... నరేంద్రమోడీ పార్లమెంట్ వ్యవస్థలో అనేక వివాదాస్పద బిల్లులు ప్రజలను గందరగోళపరిచి, దేశ ఐక్యతకు భంగం కలిగేట్టుగా వివాదాలు కల్పిస్తున్నాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసి ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడని దేశంలో ఎన్నికల సమయంలో వాగ్దానంలో రెండు కోట్ల ఉద్యోగాలు, నోట్ల రద్దు చేసి నల్లధ నాన్ని వెలికి తీసి భారతదేశంలోని ప్రతి నిరుపేద అకౌంట్లో 15 లక్షల రూపాయలు ఇస్తానని వాగ్దానం చేశారు. రైతులకు వ్యతిరేకంగా తయారు చేసిన చట్టాలను నరేంద్రమోడీ ప్రభుత్వం ఆమోదించగా వీటిని రైతులు ధైర్యంగా ఎదుర్కొన్నారని ఎంతో మంది రైతులు ప్రాణాలు పోగొట్టుకున్నారని, రోడ్లపై వంటలు చేశారని, కొందరు కేంద్ర మంత్రులు రైతులను నిర్దాక్షిణ్యంగా ట్రాక్టర్‌తో యాక్సిడెంట్ చేసి గాయపరిచిన సందర్భాలు కూడా ఉన్నాయని రైతు ఉద్యమంలో జరిగిన సంఘటనలను వారు శిక్షణ తరగతులలో గుర్తు చేశారు. జీఎస్టీ ప్రేమతో ప్రజలు పన్నులు కట్టలేని స్థితిలో ఉండే విధంగా పేద, మధ్య తరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. రాజకీయంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చడం, ప్రతిపక్ష పార్టీలను, రాజకీయం ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులుకృష్ణయ్య, మహబూబ్‌పాషా, మురళి, శాంతమ్మ, సంగినేనిపల్లి సర్పంచ్ మౌలాలి, మండల నాయకులు రామచంద్రయ్య గౌడ్, ఆశన్న, శేఖర్‌రెడ్డి, నాగరాజు, కృష్ణయ్య, రాములు, చిట్టెమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎంపిటిసి రాముడు

పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్


అధికార పార్టీకి చెందిన ఎంపిటిసి చెన్నిపాడు రాముడును కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఇటిక్యాల, జులై 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ అధికార పార్టీకి చెందిన ఎంపిటిసి చెన్నిపాడు రాముడు సోమవారం శాంతినగర్‌లోని మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో ఆయనతో పాటు గ్రామానికి చెందిన 50 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి స్వాగతించారు. అదేవిధంగా మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన యువత దాదాపు 100 మందికి పైగా మండల పార్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డి, అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి ఆధ్వర్యంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అలంపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని కార్యకర్తలకు ఆయన వివరించారు. పార్టీలో చేరిన వారి లో స్వాములు, రాజేష్, రవిరాజు, మౌలాలి, దేవేంద్ర, రాజశేఖర్, రాజు, పేతురు, అశోక్, కొండేరు గ్రామానికి చెందిన పార్టీలో చేరిన వారిలో వెంకటేశ్వర్లు, వీరన్న, ఉపసర్పంచ్‌సవరన్న, పరమేష్, మద్దిలేటి నాయుడు, చిన్నబండ్లన్న, హనుమంతునాయుడు, ఆంజనేయులు, నాగరాజులతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, అల్లా బకాష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ త్యాగం..బీఆర్ఎస్‌ది భోగం

● కాంగ్రెస్‌ను గెలిపిద్దాం...
గడీల పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగిద్దాం!
● కొల్లాపూర్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేద్దాం
● వీరాయిపల్లిలో పర్యటించిన జిల్లా నేత, ఎంపీపీ మేఘారెడ్డి
● పలువురు బాధితులకు ఆర్థిక సాయం


వీరాయిపల్లిలో అనారోగ్యానికి గురైన హరిజన్ తిరుపతమ్మను పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తున్న మేఘారెడ్డి


వీరాయిపల్లిలో మేఘారెడ్డికి ఘనంగా స్వాగతం పలుకుతున్న మహిళలు

**పెద్దమందడి, జూలై17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం కోసం కాంగ్రెస్ త్యాగం చేస్తే బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం ఎమ్మెల్యేలు భోగాన్ని అనుభవిస్తు పేదలు, నిరుద్యోగులను పూర్తిగా విస్మరిస్తున్నారని వనపర్తి జిల్లా నాయకులు ఎంపీపీ తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెద్దమందడి మండలం వీరాయిపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి బృందానికి వీరాయిపల్లి గ్రామస్తులు, యువత, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని అన్ని పురవీధుల గుండా పర్యటించిన ఎంపీపీకి పెద్ద ఎత్తున హాజరైన గ్రామస్తులు స్వాగతం పలికి, పలు సమస్యలను మేఘారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామానికి చెందిన వాకిటి వెంకటయ్య అనారోగ్యానికి గురి కావడంతో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే పల్లెపు వెంకటయ్యకు రూ.5వేలు, హరిజన్ తిరుపతమ్మకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ కార్యకర్తలను, నాయకులను కలిశారు. ఐక్యంగా ఏర్పడి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువద్దామని పిలుపునిచ్చారు. ఈసారి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన వివరించారు. రాష్ట్రంలో వనపర్తి నియోజకవర్గంలో గడీలపాలన కొనసాగుతుందని, గడీల పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగించేందుకు ప్రజలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో ఏఐసీసీ నాయకురాలు ప్రియాంకగాంధీ ఆధ్వర్యంలో నిర్వహించే కొల్లాపూర్ భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి వందలాదిగా తరలిరావాలని వనపర్తి నియోజకవర్గం నుండి 35వేల మందిని కొల్లాపూర్ బహిరంగ సభకు తరలిస్తామని ఆయన తెలిపారు. గ్రామంలోని దేవాలయం దగ్గరకు ప్రజలతో కలిసి వెళ్లిన ఎంపీపీ మేఘారెడ్డి పేదలు, బడుగుబలహీనవర్గాలకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఐసత్యారెడ్డి, మాజీ జడ్పీటీసీ రమేష్‌గౌడ్, రఘువర్ధన్‌రెడ్డి, వీరాయిపల్లిటీఎంఆర్ యువసేన నాయకులు, కార్యకర్తలు చిట్యాల వెంకటయ్య, మహేందర్‌గౌడ్, వి.కృష్ణయ్య, షమీమ్, బండలయ్య, శంకర్, శ్రీనివాసులు, విష్ణు, మగ్దుమ్, జనార్ధన్‌రెడ్డి, నారాయణరెడ్డి, సహదేవ్, శ్రీను, సతీష్, శ్రీనివాసులు, రాజు, దామోదర్, గోవింద్, అంబటి రమేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.





## ఆయుష్మాన్ భారత్‌కు దరఖాస్తు చేసుకోండి

**- ఆరోగ్యాన్ని కాపాడుకోండి: సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి**

*వీపనగండ్ల, జూలై17, ప్రభాతవార్త:* కేంద్ర ప్రభుత్వం నిరుపేదల గురించి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్‌ను ప్రవేశ పెట్టిందని సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి అన్నారు. ఈ ఇన్సూరెన్స్ ఆధార్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని , ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న కార్పోరేట్, ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ దరఖాస్తు చేసుకుని హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు తీసుకోవాలని తెలిపారు. ఆయుష్మాన్ కార్డు పొందిన వారికి ప్రైవేటు ఆసుపత్రిలో ఐదు లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ వస్తుందని తెలిపారు. హెల్త్ ఇన్సూరెన్స్‌కు దరఖాస్తు చేసుకునే వారు మీ ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌తో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆశా వర్కర్లను లేదా ఏఎన్ఎం సిబ్బంది ద్వారా ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డును పొందవచ్చని తెలిపారు. పేద , మధ్య తరగతి ప్రజలు ఆధార్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సలహా ఇచ్చారు.

## శ్రీగుంటి పంచముఖి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**వనపర్తి, జూలై17, ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామ సమీపాన గల శ్రీగుంటి పంచ ముఖి ఆంజనేయ స్వామి ఆల యంలో సౌమ్య అమావాస్య సందర్భంగా ఉదయం 6 గంటలకు మూల విరాట్‌కు అభిషేకాలు 9 గంటలకు గణపతి పూజ, సుబ్ర హ్మణ్యేశ్వర పూజ, నవగ్రహాల పూజలు మహ మంగళహారతి మంత్ర పుష్పం, తీర్థప్రసాదాలు వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి వాస్త వ్యులు ఆకుతోట రాఘవేందర్ ధర్మపత్ని సంతోషి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, పూజారి నవీన్ శర్మ, నరేంద్రగురుస్వామి, శ్రీనివాసులుగౌడ్, శివకుమార్, కృష్ణయ్య, శేఖర్ నాయు డు, మహేష్, వనపర్తి జిల్లా పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మన్యంకొండ అభివృద్ధి కమిటీ ఏర్పాటు

**దేవరకద్ర, జులై 17 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికమిటిని దేవాదాయశాఖ ఏర్పాటు చేసింది. ఈ మేరకు సంబంధిత దేవాదాయశాఖ అడీషనల్ కమీషనర్ క్రిష్ణవేణి, ప్రభుత్వ కార్యదర్శి వి.అనిల్‌కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. దేవస్థానం అభివృద్ధికమిటి సభ్యులుగా కౌకుంట్ల సువర్ణ, యెదిరె ప్రమోద్‌కుమార్, పుట్టోజు నిరంజన్, కిన్నెర శేఖర్, శ్రీనివాసులు, దానం సుధాకర్, హేమంత్‌కుమార్, యెల్లంగారి పురుషోత్తం, గౌని మారుతిగౌడ్, నంది కురుమయ్య, చెన్నయ్యగౌడ్, గద్దెగూడెం వెంకటయ్యలను నియమించింది. వీరి పదవికాలం ఏడాదిపాటు ఉంటుంది, దేవస్థానం అభివృద్ధికి వీరంతా పాటుపడాల్సి ఉంటుంది. ఈ మేరకు కమిటి సభ్యులంతా దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. వారిపై దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్ అక్షింతలు చల్లి ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పర్యవేక్షకుడు నిత్యానందచారి పాల్గొన్నారు.

## గోవిందనామస్మరణతో మార్మోగిన పాగుంట క్షేత్రం

**కెటిదొడ్డి, జులై17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొండపై వెలసిన శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం అమా వాస్య సందర్భంగా అటు కర్ణా టక, ఇటు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలా డింది. వెంకటాపురం గ్రామ సమీపంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాల యంలో అమావాస్య సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాసుని కళ్యాణాన్ని వేదమంత్రోచ్ఛరణాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వ హించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి రథో త్సవ కార్యక్రమాన్ని భక్తుల జనందోహం మధ్య నిర్వహించారు. ఈ సందర్భం గా దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటి సభ్యులు నిర్వహించారు.

## శ్రీఅభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న గద్వాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్

**గద్వాల ప్రతినిధి, జూలై17, ప్రభాతవార్త:** గద్వాల పట్టణం సోమనాద్రి నగర్ నందు శ్రీ అభయ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆలయ కమిటీ డైరెక్టర్ రామిరెడ్డి, జగదీష్, నారాయణరెడ్డి, రవి, రాఘవేంద్ర, నరేష్, అనిల్, సాయిల్, నాగరాజు, ఈశ్వర్, అంజి, సోను, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

**కోయిల్‌కొండ, జులై 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని హెల్త్ సబ్‌సెంటర్‌లో సోమవారం సిఎస్‌సి హెల్త్‌కేర్ వారి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం విజయ వంతం అయిందని వైద్య శిబిరం నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బి. కృష్ణప్రారం భించారు. ఈ శిబిరంలో 50 రకాల వైద్యా రోగ్యపరీక్షలను నిర్వహించడంజరిగిందని వైద్యులు తెలిపారు. కార్యక్ర మంలో వైద్యులు డా.రవళి, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ బాల్‌రాజ్, సిఎస్‌సి హెల్త్‌కేర్ సభ్యులు, మండల కో ఆప్షన్ సభ్యులు టివి ఖాజామైనొద్దిన్, టిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు లక్కి లక్ష్మినారాయణగౌడ్, జి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి

**ఉండవల్లి, జులై 17 ప్రభాతవార్త :** అలంపూర్ చౌరస్తాలో సోమవాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ హోలియ దాసరి సంక్షమ సంఘం వారు అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి వారు తీసుకొచ్చిన సమస్యలు, సామాజిక వర్గానికి ఇప్పటివరకు ఎలాంటి కమిటి హాలు లేనందున తమ నిధుల నుండి సామాజిక వర్గానికి కమిటీ హాలు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబందు పథకం హోలియ దాసరి (ఎస్సీ) కులానికి ఇంత వరకు రాలేదన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలలో మా హోలియదాసరులు ఉన్నారన్నారు. హోలియ దాసరులకు కూడా దళితబంధు పథకం వచ్చే విధంగా చూడాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా పరిశీలించి నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాముడు, ఎక్లాస్‌పూర్ ఆంజనేయులు, సర్పంచ్ బద్రప్ప, బుడగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షుడు మారెప్ప, ఉపసర్పంచ్ తిమోతి, బిఆర్ఎస్‌వి జిల్లా కో ఆర్డినేటర్ మల్లికార్జున్, శివన్న, చిన్న ఉరుకుందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, హోలియదాసరి సంఘం తదితరులు పాల్గొన్నారు.